Series : KMLN2

**SET-4**

ప్రశ్న-పత్ర కోడ్
**Q.P. Code** **11**

రోల్ నం.
**Roll No.**

అభ్యర్థులు ప్రశ్న పత్రం కోడ్‌ను సమాధాన పత్రం యొక్క శీర్షిక పుటలో రాయాలి.
Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

{ }

**నోట్ :**

(I) ఈ ప్రశ్న పత్రంలో అచ్చు వేసిన **15** పుటలు ఉన్నాయో లేదో చూడండి.

(II) విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన ప్రశ్న పత్రం కోడ్ సంఖ్య సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.

(III) **17** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.

(IV) **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్న పత్రంలో యథాస్థానంలోని వరుస సంఖ్యను రాయండి.**

(V) ఈ ప్రశ్న పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్న పత్రం ఉదయం 10.15 ని కు యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్న పత్రాన్ని చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

**NOTE :**

(I) Please check that this question paper contains **15** printed pages.

(II) Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.

(III) Please check that this question paper contains **17** questions.

(IV) **Please write down the serial number of the question in the answer-book at the given place before attempting it.**

(V) 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు

# TELUGU

**సమయం : 3 గంటలు** | మొత్తం మార్కులు : *80*

*Time allowed : 3 hours* | *Maximum Marks : 80*

**General Instructions :**

1. Question paper is divided in __4__ Sections.
2. It has __17__ questions.
3. Section – A has __1__ question from __1__ to __1__.
4. Section – B has __2__ questions from __2__ to __3__.
5. Section – C has __7__ questions from __4__ to __10__.
6. Section – D has __7__ questions from __11__ to __17__.
7. Attempt questions as per specific instructions.
8. Write Question No. in answer book before attempting it.

సాధారణ సూచనలు :

1. ప్రశ్నపత్రంలో __4__ విభాగాలున్నాయి.
2. ఇందులో మొత్తం __17__ ప్రశ్నలున్నాయి.
3. విభాగం – A లో __1__ నుండి __1__ వరకు మొత్తం __1__ ప్రశ్న ఉంది.
4. విభాగం – B లో __2__ నుండి __3__ వరకు మొత్తం __2__ ప్రశ్నలున్నాయి.
5. విభాగం – C లో __4__ నుండి __10__ వరకు మొత్తం __7__ ప్రశ్నలున్నాయి.
6. విభాగం – D లో __11__ నుండి __17__ వరకు మొత్తం __7__ ప్రశ్నలున్నాయి.
7. ప్రశ్నలను నిర్దేశిత సూచనలను అనుసరించి రాయండి.
8. జవాబు రాయడానికి ముందు ప్రశ్న సంఖ్యను రాయండి.

## విభాగం – 'ఎ' (Section – A)

1. క్రింది గద్యాంశాలను చదివి, ఒక దానికి కింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించి రాయండి. **5 × 2 = 10**

(A) మానవ హృదయాన్ని స్పృశించి, కదిలించి, పరవశింప జేసేది కళ. మనస్సుకు ఆనందం కలిగిస్తూ, సుందరంగా కనపడే వస్తువును, పనిని 'కళ' అని అంటారు. మన పూర్వీకులు కళలు అరవైనాలుగు రకాలు అని చెప్పారు. వాటిలో కొన్నింటిని 'లలితకళలు' అని అంటారు. విశేషమైన ఆనందం కలిగించడమే లలితకళల ముఖ్య ప్రయోజనం లలితకళలు ఐదు. అవి 1. కవిత్వం, 2. సంగీతం, 3. నాట్యం, 4. చిత్రలేఖనం 5. శిల్పం.

ఇతర కళల వలన కలిగే ఆనందం కంటే లలిత కళల వల్ల కలిగే ఆనందం స్థాయి గొప్పది. మనిషి సర్వం మరిచిపోయి పరవశించేటట్లు చేసే శక్తి కళలకు ఉంది. కొన్ని సంఘటనలను, దృశ్యాలను అనుభవించినపుడు మనసు స్పందించి అప్రయత్నంగా వెలువడిన శబ్దాలే 'కవిత్వం' అయ్యాయి. ఆదికవి వాల్మీకి జీవితమే దీనికి ఉదాహరణ. వ్యాసుడు, వాల్మీకి, కాళిదాసులు, నన్నయ, తిక్కన, సోమనాథుడు, పోతన, పెద్దనాదులు, గురజాడ, శ్రీ శ్రీ, దాశరథి, కాళోజీ వంటి ఆధునిక కవులు ఇందుకు నిదర్శనం. ప్రజా ప్రయోజనం కొరకే వీరంతా రచనలు చేశారు. ఏడు స్వరాలు సమ్మేళనంతో మహత్తరంగా మనసుకు ఆనందం కలిగించే శక్తి సంగీతానికి ఉంది. పసిపాప నుండి పశువు వరకు సంగీత మాధుర్యాన్ని అనుభవించని ప్రాణిలేదు. సంగీతం మోడులను చిగురింపచేస్తుంది. భగవంతుణ్ణి ప్రసన్నం చేస్తుంది. అన్నమయ్య, రామదాసు, త్యాగయ్య, ఎమ్మెస్ సుబ్బలక్ష్మి , బిస్మిల్లాఖాన్, పండిత్ రవిశంకర్, చిట్టిబాబు, శ్రీపాద పినాకపాణి, మంగళంపల్లి మొదలైనవారు సంగీత సాధనలో తరించారు.

నేత్రాలకు అపూర్వ ఆనందాన్ని కలిగించే శక్తి చిత్రలేఖనానికి ఉంది. రంగుల సమ్మేళనంతో రూపానికి, భావానికి ప్రాధాన్యతనిస్తూ చిత్రాలు వేస్తారు. అడవి బాపిరాజు, దామెర్ల రామారావు, పి.టి. రెడ్డి, కొండపల్లి శేషగిరిరావు మొదలైన చిత్రకారులు వైవిధ్యమైన చిత్రాలతో ప్రపంచ ఖ్యాతి పొందారు.

కవిత్వాన్ని సంగీతంతో మేళవించి పాడుతూ అందరి భావాలను తాళవాద్యాల సహకారంతో అభినయించే కళ నృత్యం. భారత దేశంలో భరతనాట్యం, కథక్ , కూచిపూడి, ఒడిస్సి, మణిపురి, కథాకళి వంటి ఎన్నో నాట్య రీతులు ప్రాచుర్యం పొందాయి. బాలసరస్వతి, వెంపటి చినసత్యం, వేదాంతం సత్యనారాయణశర్మ, బిర్జు మహారాజ్ మొదలైనవారు

ప్రసిద్ధ నాట్యకారులు. చివరిది లలిత కళ'శిల్పం' ప్రాచీనకాలం నుండి మనదేశంలో ఈ కళ ఉంది. శిల్పులచేతిలో కఠినమైన బండరాళ్ళు కూడా వెన్న ముద్దలవలె వారుకోరిన రూపం ధరించాయి. ఓరుగల్లు, అమరావతి, హంపి, రామప్పగుడి, కాళహస్తి, లేపాక్షి, ఎల్లోరా గుహలలో శిల్పుల ఉలి తాకిడికి బండరాళ్ళు పూర్ణకుంభాలై, పద్మశాలలై, నందీశ్వరులై, ధర్మచక్రాలై, దేవతారూపాలై జీవకళ ఉట్టిపడుతూ శతాబ్దాలుగా విరాజిల్లుతున్నాయి.

సంపూర్ణ భారతదేశం ముఖ్యంగా తెలుగుప్రాంతం అన్ని లలిత కళలకు ప్రసిద్ధి చెందింది. ప్రభువులే కాక సామంతులు, దండ నాయకులు, సైన్యాధికారులు లలితకళలను, కళాకారులను పోషించారు. ప్రోత్సహించారు. పల్లవులు, విజయనగర రాజులు, కాకతీయులు, రెడ్డిరాజుల ఆధ్వర్యంలో లలితకళలు అయిన కవిత్వం, సంగీతం, నాట్యం, చిత్రలేఖనం, శిల ఉన్నత స్థితిని పొందాయి.

లలిత కళలు ఏ ప్రాంతం అభివృద్ధి చెందితే ఆ ప్రాంతంలో సామాజిక అభివృద్ధి ఉత్తమ స్థానాన్ని అధిరోహించిందని చెప్పవచ్చు. రాజులు లేని ఈ ఆధునిక యుగంలో ప్రభుత్వాలే కళలను పోషించాలి. వాటి వ్యాప్తికి సహకరించాలి. తెలుగువారే కాక భారతీయులందరూ ఈ విషయంలో తమ వంతు కృషిచేయాలి.

**ప్రశ్నలు :**

(i) మన పూర్వీకులు కళలను ఎన్ని రకాలుగా పేర్కొన్నారు ?

(A) 62 (B) 63

(C) 64 (D) 65

(ii) లలిత కళలు ఎన్ని ?

(A) 4 (B) 5

(C) 6 (D) 7

(iii) ఏడు స్వరాల సమ్మేళనంతో మనసుకు ఆనందం కలిగించే శక్తి ఏ కళకు ఉంది ?

(A) కవిత్వం (B) సంగీతం

(C) నృత్యం (D) చిత్రలేఖనం

(iv) నేత్రాలకు అపూర్వ ఆనందాన్ని కలిగించే శక్తి ఏ కళకు ఉంది ?

(A) నృత్యం (B) కవిత్వం

(C) శిల్పం (D) చిత్రలేఖనం

(v) అందరి భావాలను తాళవాద్యాల సహకారంతో అభినయించే కళ ఏది ?

(A) కవిత్వం (B) సంగీతం

(C) నృత్యం (D) చిత్రలేఖనం

**లేదా (OR)**

(B) సంస్కృతంలో కానీ, ఇతర భారతీయ భాషలలో కానీ అనంతమైన గద్య సాహిత్యం ఉంది. 'బృహత్కథామంజరి', 'కథాసరిత్సాగరం', విక్రమార్క కథలు, దశకుమారచరిత్ర, పంచతంత్ర కథలు, కాశీమజిలీ కథలు భారతీయులకు పరిచయమైన కథలు. కథను చెప్పే వ్యక్తి శ్రోతయొక్క అవధానతను బట్టి చెప్పే తీరు మారుతుంది. అందుకోసం ఎన్నో మెలుకువలను, ఎంతో నైపుణ్యాన్ని పాటించి ప్రదర్శిస్తాడు. ఆధునిక పాఠకుల కోసం ఆధునిక సామాజిక అవసరాలకోసం ఏర్పడిన సాహిత్య కథనం కథానిక. తెలుగులో నవల కంటే కథానిక ఆలస్యంగానే ప్రవేశించింది. మొదటి కథానిక 1902 లో పుట్టింది. బండారు అచ్చమాంబ 'స్త్రీవిద్య' అనే కథానిక తొలికథానిక. తెలుగులోనే కాదు చాలా భాషల్లో నవలకంటే కథానికే ఆలస్యంగా పుట్టింది. గద్యరచనలే అయినా నవల – కథానిక రెండూ భిన్న ప్రక్రియలే పరిమాణంలో నవల కంటే కథానిక చిన్నదేఅయినా, గుణంలో, ప్రభావంలో తిరుగులేనిది.

మానవ జీవితానికి సంబంధించిన ఒకచిన్న సంఘటనను తీసుకొని చెప్పే సమగ్రమైన భావచిత్రం కథానిక.

'ఏకాంశవ్యగ్రత', 'స్వయం సమగ్రత' – దీని లక్షణం ఏకాంశ వ్యగ్రత అంటే పైన చెప్పినట్లు మానవ జీవితంలోని ఏదో ఒక అంశాన్ని, ఆలోచనను తీసుకొని, దానిని మొదటినుండి చివరి వరకు చెప్పటం 'ఏకాంశవ్యగ్రత' అలాగే అవసరమైన విషయాన్ని అవసరమైనంత మేరకే అంటే ఇక చెప్పటానికేమీ లేదన్నట్లు చెప్పటం స్వయంసమగ్రత. ఇంకా క్లుప్తంగా చెప్పటం, వస్తువు – వర్ణన – శైలీ పాత్రలు సహజంగ ఉండటం, చదువరికి ఉత్కంఠను కలిగించటం, రస ప్రాధాన్యంగా కథను చిత్రించటం, ఆశ్చర్యావహంగా కథను ముగించటం, కథలో, కథనంలో వర్ణనలో ప్రతిసందర్భానికి అంతస్సూత్రత ఉండటం, కొత్తగా చెప్పగలిగే సృజనశక్తి, వాస్తవాధార కల్పనలు మాత్రమే ఉండాలనటం, వంటి లక్షణాలను కథానికకు చాలామంది చెప్పారు. తెలుగు కథకులు ఆంగ్ల కథా విమర్శకుల నిర్వచనాలను అధిగమించి, కథానికను ఒక సామాజిక అనుభవంగా కూడా మలుచుకున్నారు. దీనికి కారణం ప్రజా జీవితంలో వివిధ రూపాలలో బలంగా ఉన్న కథనరీతులే అంటే ఆశ్చర్యం వేస్తుంది. 19వ, శతాబ్దంలో ప్రజాజీవితంలో ప్రచారంలో ఉన్న ఈ కథన రీతుల్ని గ్రంథస్థం చేసే ప్రయత్నాలు జరిగాయి. 'బ్రౌన్ తాతాచార్య కథలు', మధిర సుబ్బన్న దీక్షితులు 'కాశీమజలీ కథలు', 'మర్యాదరామన్న కథలు', మెకంజీ కైఫియత్తులలోని వివిధ స్థల పురాణాలు, వివిధ చేతివృత్తులవాళ్ళు, గిరిజనులు, గృహిణులు చెప్పుకునే రకరకాల కథలు, జానపద కథలు, పొడుపుకథలు, అటువంటివి. గోండులు చెప్పుకునే కథల్ని ఎల్విన్, చెంచులు చెప్పుకునే కథల్ని హైమండార్ఫ్ సంకలన పరచి, ఇంగ్లీషు అనువాదాల్ని ప్రచురించారు. ఇలా తెలుగు కథకు మహోపకారం జరిగింది.

ప్రశ్నలు :

(i) తెలుగులో తొలి కథానిక ఏది ?

(A) కాశీమజిలీకథలు (B) స్త్రీవిద్య

(C) మర్యాదరామన్నకథలు (D) దశకుమారచరిత్ర

(ii) చెంచుల కథల్ని సంకలన పరిచింది ఎవరు ?

(A) ఎల్విన్ (B) హైమండార్ఫ్

(C) డేవిడ్ బ్రౌన్ (D) మెకంజీ

(iii) స్వయం సమగ్రత అంటే ఏమిటి ?

(A) అవసరమైన విషయాన్ని అవసరమైనంతమేరకే అంటే ఇక చెప్పటానికేమీలేదన్నట్లు చెప్పటం

(B) కథనంలో వర్ణనలో ప్రతిసందర్భానికి అంతస్సూత్రత ఉండటం

(C) కొత్తగాచెప్పగలిగే సృజనశక్తి, వాస్తవాధార కల్పనలు మాత్రమే ఉండాలనటం

(D) రస ప్రాధాన్యంగా కథను చిత్రించడం

(iv) శ్రోతయొక్క అవధానతను బట్టి ఏమి మారుతుంది ?

(A) కథయొక్క ఇతివృత్తం (B) కథయొక్క నిడివి

(C) కథ చెప్పేతీరు (D) కథలోని భాష

(v) మానవ జీవితంలోని ఏదో ఒక అంశాన్ని తీసుకొని, దానిని మొదటి నుండి చివరి వరకు చెప్పడాన్ని ఏమంటారు ?

(A) కథానిక (B) నవల

(C) ఏకాంశవ్యగ్రత (D) మాత్రారచన

~~~

## విభాగం – 'బి' (Section – B)

2. క్రింది విషయాన్ని వివరిస్తూ, మిత్రుడుకి / మిత్రురాలికి లేఖ రాయండి. **1 × 5 = 5**

"విజయవాడలోని, ఆదర్శపాఠశాలలో 10వ, తరగతి చదువుతున్న 'రాము' తాను వార్షిక పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విధానాన్ని గూర్చి తెలియజేస్తూ, ముంబాయిలోని అంబర్‌నాథ్‌లో నివసిస్తున్న తన తండ్రి 'హరినాథ్' కురాసినట్లుగా" లేఖ రాయండి.

**లేదా (OR)**

"రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై స్పందించి రైతులకు తగిన సహాయము అందిస్తూ, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించమని కోరుతూ కేంద్ర వ్యవసాయ శాఖామాత్యులకు" లేఖ రాయండి.

3. క్రింది వానిలో ఏదైనా **ఒక అంశాన్ని** గురించి సుమారు **200** పదాలకు మించకుండా వ్యాసం రాయండి. **1 × 8 = 8**

(i) ఉగ్రవాదం

(ii) ప్రకృతి వైపరీత్యాలు

(iii) పండుగలు – ప్రాముఖ్యత

(iv) అవినీతి నిర్మూలన
~~~

## విభాగం – 'సి' (Section – C) 4 × 1 = 4

4. సంధులకు చెందిన క్రింది వానిలో **నాలుగు** ప్రశ్నలకు, సరైన జవాబులను గుర్తించి రాయండి.

(i) "పడ్వాదులు పరంబగునపుడు 'ము' వర్ణమునకు లోప పూర్ణ బిందువులు విభాషగనగు" ఈ సూత్రం ఏ సంధికి చెందింది ?

(A) రుగాగమసంధి (B) టుగాగమసంధి

(C) పడ్వాదిసంధి (D) పుంప్వాదేశసంధి

(ii) 'త్రికములు' అనగా ?

(A) య, వ, ర లు (B) ఐ, ఔ లు

(C) ఆ, ఈ, ఏ లు (D) ఏ, ఓ, అర్ లు

(iii) "మనుమ + ఆలు" కలిపి రాయగా ?

(A) మనుమరలు (B) మనవఆలు

(C) మనుమఆలు (D) మనుమరాలు

(iv) 'చిట్టెలుక' ఈ పదం ఏ సంధికి చెందింది ?

(A) పడ్వాదిసంధి (B) రుగాగమసంధి

(C) ద్విరుక్తటకారసంధి (D) టుగాగమసంధి

(v) కుఱు, చిఱు, కడు, నడు, నిడు శబ్దముల ఱ, డ లకు అచ్చు పరమగునపుడు – ద్విరుక్త టకారము ఆదేశమగును ఈ సూత్రం ఏ సంధికి చెందింది ?

(A) ద్విరుక్తటకారసంధి (B) పుంప్వాదేశసంధి

(C) త్రికసంధి (D) రుగాగమసంధి

5. ఛందస్సుకు చెందిన క్రింది వానిలో **నాలుగు** ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించి రాయండి. **4 × 1 = 4**

"ఎంతయు వృద్ధులై తమకునీవొకరుండవతెప్పగాగన"

(i) పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందింది ?

(A) ఉత్పలమాల (B) చంపకమాల

(C) శార్దూలం (D) మత్తేభం

(ii) పై పద్య పాదంలో యతిమైత్రిస్థానం ఎన్నవ అక్షరం ?

(A) 10 (B) 11

(C) 13 (D) 14

(iii) శార్దూలం వృత్త పద్యంలో పునరావృతమయ్యే గణాలు ఏవి ?

(A) మ, గ (B) జ, మ

(C) త, జ (D) స, త

(iv) 'ప్రభవ సముత్క రోజ్వల శిరస్థిత రత్న మరీచి మంజరీ' ఈ పద్య పాదంలో గల గురు, లఘువులను గుర్తించండి ?

(A) UIIIUIUIIIUIIUIIUIUIU (B) UIIIUIUIIIUUIUIIUIUIU

(C) IIIIUIUIIIUIIUIIUIUIU (D) IIIIUIUIIIUUIUIIUIUIU

(v) మత్తేభం వృత్త పద్యంలో 'UUU' లు ఎన్నవ గణాని వస్తాయి ?

(A) 1 వ గణం (B) 3 వ గణం

(C) 5 వ గణం (D) 7 వ గణం

6. సమాసాలకు చెందిన క్రింది వానిలో **రెండు** ప్రశ్నలకు, సరైన జవాబులను గుర్తించి రాయండి.

**2 × 1 = 2**

(i) "అన్యపదార్థ ప్రధానమైనది" ఏ సమాసం ?

(A) ద్విగు సమాసం (B) బహువ్రీహి సమాసం

(C) ద్వంద్వ సమాసం (D) రూపక సమాసం

(ii) 'నాలుగు వేదాలు' ఈ పదం ఏ సమాసానికి చెందిన ఉదాహరణ ?

(A) బహువ్రీహి సమాసం (B) రూపక సమాసం

(C) ద్వంద్వ సమాసం (D) ద్విగు సమాసం

(iii) 'విద్యాగంధం' ఈ పదానికి విగ్రహ వాక్యం ?

(A) విద్యచేత గంధం (B) విద్యవలన గంధం

(C) విద్యయొక్క గంధం (D) విద్య అనెడి గంధం

7. అలంకారాలకు చెందిన క్రింది వానిలో **రెండు** ప్రశ్నలకు, సరైన జవాబులను గుర్తించి, రాయండి. **2 × 1 = 2**

(i) "గొప్పవారితో కలిసి ఉండడం వల్ల అల్పులకు కూడా గౌరవం లభిస్తుంది పూలతో దారం కూడా తలకెక్కుతుంది కదా !" ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.

(A) అర్థాంతరన్యాసాలంకారం (B) క్రమాలంకారం

(C) అతిశయోక్తి అలంకారం (D) ఉపమాలంకారం

(ii) "ఒక క్రమాన్ని అనుసరించి పదాలను ఉపయోగించినచో" దాన్ని ఏ అలంకారం అంటారు ?

(A) ఉపమాలంకారం (B) క్రమాలంకారం

(C) అర్థాంతరన్యాసాలంకారం (D) అతిశయోక్తి అలంకారం

(iii) 'ఉపమ' అనగానేమి ?

(A) పోలిక (B) కోరిక

(C) తోరిక (D) తేలిక

8. క్రింది జాతీయాలకు చెందిన ప్రశ్నలలో నాల్గింటికి సరైన జవాబులను గుర్తించి రాయండి. **4 × 1 = 4**

(i) 'శ్రీకారంచుట్టు'

(A) ముగించుట (B) ప్రారంభించుట

(C) వెలివేముట (D) ఆలోచించుట

(ii) 'ఎముకలేనిచేయి'

(A) దానగుణంలేని (B) దుర్మార్గుడు

(C) దానగుణం కలిగిన (D) ఏదీ కాదు

(iii) 'కడుపుమంట'

(A) అసూయ (B) ప్రతిక్షణం బాధించేది

(C) అనారోగ్యం (D) కడుపులో మంట

(iv) "కళ్ళుకాయలుకాచు"

(A) హాని కలగడం (B) కాలక్షేపం

(C) ఎదురుచూడడం (D) నిదానం

(v) "అడుగున పడిపోవడం"

(A) కనిపించకుండాపోవడం (B) పాడైపోవడం

(C) కళ్ళెదుట ఉండడం (D) చినిగి పోవడం

9. క్రింది సామెతలకు చెందిన ప్రశ్నలలో **రెండింటికి** సరైన జవాబులను గుర్తించి, రాయండి. **2 × 1 = 2**

(i) "కోతిపుండు బ్రహ్మరాక్షసి"

(A) చిన్న చిన్న విషయాలు (B) మంచిదిచెడ్డదిచేసిచెప్పుట

(C) చిన్న విషయాన్ని పెద్దది చేసిచెప్పుట (D) గొప్ప విషయాన్ని చిన్నది చేయుట

(ii) "గోరుచుట్టుమీద రోకటిపోటు"

(A) కష్టం మీద కష్టం రావడం (B) కష్ట సుఖాలు రావడం

(C) సుఖం మీద సుఖం రావడం (D) ఏదీ కాదు

(iii) "కొరివితో తల గోక్కోవడం"

(A) కష్టాలు కోరి తెచ్చుకోవడం (B) నష్టాలు కోరి తెచ్చుకోవడం

(C) ధైర్యాన్ని ప్రదర్శించడం (D) ఓడిపోవడం

10. క్రింది పదాలలో **రెండింటికి** సరైన పర్యాయ పదాలను ఎన్నుకొని రాయండి. **2 × 1 = 2**

(i) "ముఖం"

(A) తల, శిరస్సు (B) నోరు, ఆస్యము

(C) వదనము, ఆననము (D) కరము, హస్తము

(ii) "అనలం"

(A) నిప్పు, అగ్ని (B) గాలి, వాయువు

(C) నీరు, జలము (D) మంట, మారుతం

(iii) "హస్తము"

(A) కరము, చేయి (B) తల, శిరస్సు

(C) ముఖము, వదనము (D) పాదము, అడుగు

~~~

## విభాగం – 'డి' (Section – D)

11. క్రింది వానిలో **ఒక** ప్రశ్నకు, జవాబు రాయండి. **1 × 2 = 2**

    (i) బాల్యవివాహాల వలన నష్టాలు తెలపండి.

    (ii) 'కన్యాశుల్కం' పాఠంలోని గిరీశం ఎలాంటివాడు ?

12. క్రింది వానిలో **ఒక** ప్రశ్నకు, క్లుప్తంగా జవాబు రాయండి. **1 × 4 = 4**

    (i) ఉపన్యాసంలో భాష ఎలా ఉంటే బాగుంటుంది ?

    (ii) ఆధునిక విద్య వలన కలిగే ప్రయోజనాలను విపులీకరించండి.

13. క్రింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. **2 × 3 = 6**

    (i) వారితో ఎప్పుడు కలిసినా వెలితిగానే మాట్లాడుతారు.

    (ii) మాటిమాటికీ మారాం చేయడానికి నువ్వింకా చిన్న పిల్లాడివేనను కుంటున్నావా.

    (iii) ఈ ఒక్క కలను సఫలం చెయ్యి తండ్రి

    (iv) తాంబోలం యిచ్చేశాను, యిహ తన్నుకు చావండి.

14 క్రింది పద్యాలలో **ఒకదానికి** ప్రతిపదార్థము రాయండి. **1 × 7 = 7**

(i) అనుపమ మెట్టివారలకు నందదు ధర్మపథంబు ధాత్రిలో
విను, పదివేపురందొకడు విశ్రుతధర్మపరాయణుండు గ
ల్గునొ కలుగండొ సందియము గోరి సనాతనధర్మమూడియె
వ్వనికిని నీకు బోలె బుధవత్సల యిట్లు చరింపవచ్చునే.

**లేదా OR**
~~~

(ii) పలుచని నీచమానవుడు పాటి దలంపక నిష్ఠురోక్తులం
బలుకుచునుండుగాని మతిభాసురుడైనగుణ ప్రపూర్ణుడ
ప్పలుకుల ల్కబోవడు నిబద్ధిగ నెట్లన వెల్తికుండ దా
దొలకుచు నుండుగాని మఱిదొల్కునె నిండుఘటంబు భాస్కరా !

15. క్రింది వానిలో **ఒక** ప్రశ్నకు జవాబు రాయండి. **1 × 4 = 4**

(i) 'ప్రత్యక్ష దైవాలు' పాఠం సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

(ii) 'ప్రకృతి సందేశం' పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

16. క్రింది వానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. **2 × 3 = 6**

(i) వాడ సూవె ధర్మాత్ముండు వసుధమీద

(ii) మాతృభాషమందు మాతృదేశము నందు మమత లేనివాడు మనుజుడగునే.

(iii) ఏడు దేవులు గొన్న సమృద్ధి లేదు.

(iv) పచ్చని నేలకు నెత్తుటి తిలకం దిద్దవలసి వచ్చింది.

17. క్రింది వానిలో **రెండు** ప్రశ్నలకు, వ్యాసరూప సమాధానాలును రాయండి. **2 × 4 = 8**

(i) సీతారాముల వివాహ వృత్తాంతాన్ని రాయండి.

(ii) "భరతుని పాదుకా పట్టాభిషేకం" గురించి రాయండి.

(iii) సీతారాముల దండకారణ్యవాస వృత్తాంతాన్ని తెలపండి.

(iv) సేతువు నిర్మాణం గురించి రాయండి.

---